




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 11TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 166 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 11 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 166 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అవినీతి సొమ్మును కక్కిస్తాం

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు

# చెక్ పెట్టాలి

- -అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- -మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- -రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- -లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- -రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- -రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- -చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్10:**
ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా




## వరద ప్రాంతాల్లో సహాయక

# చర్యలు ముమ్మరం

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్10:**
ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం,



# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

## ఆక్రమణదారుల్లో గుబులు




**హైదరాబాద్,సెప్టెంబర్10**
: రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనక డుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన

## పత్తి చేలో పిడుగుపాటుకు

# ముగ్గురు మృతి

**అలంపూర్,సెప్టెంబర్10:**
జోగులంబ గద్వాల్ జిల్లాలో అయిజ మండలం భూంపురంలో విషాదం చోటు– చేసుకుంది. బుధవారం పత్తి పొలంలో పనులు చేసుకుంటున్న వారిపై పిడుగు పడింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే స్పందించి.. వారిని గద్వాల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతులు సాభాగ్య (40), పార్వతి (22), సర్వేష్ (20)గా గుర్తించారు.



## ట్రంప్ సుంకాలతో

# ఎదురుదెబ్బలు

**వాషింగ్టన్,సెప్టెంబర్10:**
ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ–కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ



## మేడారం మహాజాతరకు

# భారీగా ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క



# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

## ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలు ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(ఃూఅ)కు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళ్తున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

న్యూఢిల్లీ,సెప్టెంబర్10: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు ,కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది.ఇదే ప్రక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే లోగానే స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ పై ప్రకటన రావచ్చునని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ - కమ్- వర్క్ షాప్ మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్ కు తెలిపారు.ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమయంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది.స్థానికంగా సులభంగా అందుబాటు-లో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ ప్రక్రియ సాగుతుంది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు.అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, మరణించిన వారి పేర్లు తొలగించి, నకిలీ ఎంట్రీ-లను తొలగిండంతోపాటు-, పౌరులు కానివారి పేర్లనూ డిలీట్ చేయాలని,శాశ్వతంగా నివాసం మారిన వారి పేర్లనూ తొలగించాల్సి ఉంటు-ందని ఎన్నికల కమిషన్ స్పష్టంచేసింది.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.
సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

ములుగు,సెప్టెంబర్10: మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

నల్గొండ,సెప్టెంబర్10: కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మును రాబడతామని అన్నారు. బిఆర్‌ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్‌ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లు

### మంత్రి వివేక్ స్పష్టీకరణ

సిరిసిల్ల,సెప్టెంబర్10: ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు..వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్‌ఎస్ పచ్చి అబద్దాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ
హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు.పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు.
ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు.సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కొట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

### మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు

గాంధీనగర్,సెప్టెంబర్ 10:భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.



## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## టిటిడి ఇవోగా సింఘాల్ బాధ్యతలు

తిరుమల,సెప్టెంబర్10: టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఈవోగా ప్రమాణం చేశారు. రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కాలినడక మార్గంలో వస్తున్నప్పుడు భక్తులు కొన్ని సమస్యలు దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించి మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబు నాయుడు తనకు సూచించారన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆయన సూచనల మేరకు తన సేవలను విస్తృతం చేస్తానని, సామన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఇదిలావుంటే
బదిలీ అయిన ఈవో శ్యామలరావుకు ఆలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ.. పూర్వ జన్మ సుకృతం ఉంటే తప్ప తితిదే ఈవోగా పనిచేసే భాగ్యం కలగదన్నారు. తనకు ఈవోగా పనిచేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 14 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు- చెప్పారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు, అభివృద్ధి చేపట్టినట్లు- వివరించారు. బోర్డు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

### పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు

ఖాట్మండ్,సెప్టెంబర్10: నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను
అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

## దాడికి గురవుతున్నప్రజాస్వామ్యం

### నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఇసి విఫలం

### బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం

### సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

తిరువనంతపురం,సెప్టెంబర్ 10: దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ- సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భారతదేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు-న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు-న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనం ఆదర్శంగా నివాలని, కమ్యూనిస్ట్ విలువలు మరియు నైతికతను బలోపేతం చేయాలని అన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

**ఆర్టీసీ డిఎం మొండి వైఖరి వీడాలి**
**కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం**
**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 10/ అక్షరం న్యూస్:**
ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. గత మూడు రోజులుగా ఆర్టీసీ టీం డ్రైవర్లు చేస్తున్న నిరసనకు బుధవారం సిపిఐ ప్రతినిధి బృందం సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన ఆర్టీసీ డిఎం తిరుపతితో సుమారు గంటపాటు చర్చలు జరిపారు. కార్మికుల డిమాండ్లు సరైనవే అని, డిఎంగా మీరు విధులు చేపట్టిన నాటి నుండి చేసిన సంస్కరణలను తిరిగి మీరే మార్పు చేయాలని కోరినప్పటికీ డిఎం తిరుపతి మొండి వైఖరి ప్రదర్శించడం తో చర్చలు విఫలమయ్యాయి. అనంతరం రవి కుమార్ కార్మికులతో మాట్లాడుతూ డి ఎం తీరు కార్మికులకు మేలు చేసేలా లేదని, మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రీజియన్ పరిధిలో ఎక్కడా లేని విధంగా పని భారం భద్రాచలం డిపో లోనే ఉందని, దీనిలో మార్పులు చేసి కార్మికులకు మేలు చేయాలని కోరినప్పటికీ, చూస్తామంటూ మాట దాట వేస్తున్నారని మండిపడ్డారు. పని భారంతో కార్మికులు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. పలుమార్లు అనారోగ్యాల పాలవుతూ విధులు నిర్వహించలేకపోతున్నారని చెప్పారు. ఇలాంటి క్రమంలో కార్మికుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవలసిన యాజమాన్యం కార్మికుల ప్రాణాలను హరించే నిబంధనలు తీసుకురావడం, ఆ నిబంధనల ప్రకారమే పనిచేయాలని ఆదేశించడం మంచి పద్ధతి కాదని, ఈ దేశంలో శ్రమదోపిడికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగాయని, కార్మిక శక్తి ముందు ఏ శక్తి నిలవదని చెప్పారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తనతో చెప్పారని, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాదు నుండి రాగానే మరోసారి చర్చిస్తారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కార్మికులు పోరాట%శీ% ఆపొద్దని, మీ న్యాయమైన పోరాటానికి సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, వంక మహేష్, కొండబాబు, సీతారామరాజు,కంభం మెట్టు శ్రీనివాస్, చాడ శోభన్, నారపొంగు యేసు.. తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన కార్యవర్గం ఎన్నిక.

**అధ్యక్ష కార్యదర్శులుగా కరెడ్ల నాగేశ్వరరావు, మహమ్మద్ ఖలీల్,**
**కోశాధికారిగా బత్తుల రమాదేవి ఏకగ్రీవ ఎన్నిక.**
**అధ్యక్షులుగా ఎం బి నర్సారెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 10/ అక్షరం న్యూస్ :**
పట్టణంలో పూల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వారందరూ కలిసి భద్రాద్రి, పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.బుధవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పూల వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గమును 13 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కరెడ్ల నాగేశ్వరరావు కార్యదర్శిగా మహమ్మద్ ఖలీల్ కోశాధికారిగా భత్తుల రమాదేవి ఎన్నిక కాగా సలహాదారులుగా బత్తుల రంగారావు, సాయిబాబు గోరంట్ల కామేశ్వరరావు అన్నం నాంచారయ్య అన్నం వెంకటేశ్వరరావు లతోపాటు సభ్యులుగా పొదిలి ఝాన్సీ అన్నం సత్యనారాయణ పొదిలి కస్తూరి గంగాధరి కృష్ణ ముప్వా దమయంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా సిఐటియు నాయకులు ఎం బాల నర్సారెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎం.బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పూలు అమ్ముకొని జీవిస్తున్న వారందరూ ఐక్యంగా సంఘం ఏర్పాటు చేసుకొని ముందుకు నడవడం శుభ సూచకమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన కమిటీ పూల వ్యాపారస్తుల సమస్యలపై నిరంతరం కృషి చేయాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో కార్మికులు చిరు వ్యాపారులు పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. పూల వర్తక సంఘం (సిఐటియు అనుబంధం) కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్






బండారు శరత్ బాబు సిఐటియు నాయకులు గడ్డం స్వామి పూలవర్తక సంఘం వ్యాపారస్తులు నిమ్మగడ్డ రాజా, లంక శివ, సైదులు, భత్తుల ఆంజనేయులు, అలివేలు, గోరంట్ల సూర్యనారాయణ, అన్నెం నాగమణి, అనంతలక్ష్మి, భద్రాచలం, బసవరాజు, వెంకటరమణ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# మల్లన్నకు మంచి రోజులు వచ్చాయి

**ఓదెల దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్.**
**ఆలయ టికెట్లు ఇక ఆన్లైన్లో**
**ఆలయానికి 500 మీటర్ల పరిధిలో రియల్ ఎస్టేట్ నిషేధం**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎమ్మెల్యే**



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)**
జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఓదెల మల్లికార్జున స్వామి దర్శనానికి ఒకేసారి రావడంతో మల్లన్నకు మంచి రోజులు వచ్చాయి అని ఆనందం వ్యక్తం చేస్తున్న భక్తులు
స్థానిక వివరాలకు వెళ్తేఓదెల శ్రీ భ్రమరాంబ సమేత.మల్లికార్జున స్వామి దేవాలయానికి బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆలయానికి వచ్చి దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జిల్లా పాలనాధికారికి మరియు స్థానిక ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య తో స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం జిల్లా పాలనాధికారి కోయ శ్రీ హర్షకు ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘనంగా సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు అనంతరం స్వామి వారి ఆలయం అభివృద్ధి చేయడం కోసం ఆలయం చుట్టూ ఉన్న భూములను పరిశీలించారు



అనంతరం జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ 30 రోజుల్లోనే ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇవ్వాలని అన్నారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నెల రోజుల్లోనే ఆలయ అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి ఆలయ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆలయ పరిసరాలలో 500 మీటర్ల లోపు భూములలో ఎలాంటి నిర్మాణం గాని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని చేయరాదని అన్నారు ఆలయ భవిష్యత్తు అవసరాల కోసం అందరు సహకరించాలని కోరారు అదేవిధంగా మల్లన్నపాడు అనే గ్రామం ఆలయానికి సంబంధించిన భూములను తప్పకుండా తిరిగి ఆలయానికి చేకూర్చేలా కృషి చేస్తామని అన్నారు జిల్లాలోని అతిపెద్ద ఆలయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే డబల్ రోడ్డు నిర్మిస్తున్నామని ఆలయ చుట్టూ డబల్ రోడ్డు నిర్మాణం చేసి సెంటర్ లైట్స్ అదేవిధంగా ఓదెల నుండి పెగడపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం వేసి సెంట్రల్ లైటు వేపిస్తామని డివైడర్లు కూడా నిర్మిస్తామని అన్నారు ఇక ఆలయానికి సంబంధించిన అన్ని రకాల టికెట్లను ఆన్లైన్లోనే విక్రయించాలని నిర్ణయించినట్లు చెప్పారు ఇక పాలకమండ సభ్యులకు కృత నిశ్చయంతో ఆలయ అభివృద్ధికి పని చేయాలని. ప్రతి పనిని పారదర్శకతో పనిచేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆలయ అభివృద్ధికి పూర్తి వివస్య కృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాను ఎప్పటికప్పుడు ఆలయం పర్యవేక్షణ చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ సుప్రియ తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీడీవో టి తిరుపతి ఎంపీ ఓ షబ్బీర్ భాష ఆలయ ఈవో బి సదయ్య ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హౌసింగ్ ఏఈ వసంత తోపాటు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 10 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డిలోని మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్వీ.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్యఅతిథితులుగా హాజరై మాట్లాడుతూ....గత పదేళ్ళలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల పాఠశాలలను పట్టించుకోకపోవడం బాధాకరమని, పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం 50కోట్లను వెచ్చించగా కరీంనగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనందించాలని మంత్రిగా ముఖ్యమంత్రిని కోరానని,పాఠశాల సిబ్బంది సమస్యను తర్వలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇస్తూ సమరయోధుల ట్రస్ట్ ను మంత్రి అభినందించారు. దివ్యాంగుల పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని సేవా సంస్థలు,దాతలను కోరుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేసి సమరయోధుల ట్రస్ట్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా 60వేలకు పైగా దివ్యాంగులు ఉండగా ప్రత్యేక సర్వేతో 5ఏళ్లలోపు దివ్యాంగులను గుర్తించి సరైన చికిత్స అందిస్తూ దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా నిధులు ఇస్తున్నట్లు మానసిక వికలాంగుల శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజ పేర్కొన్నారు.కార్యక్రమంలో సమర యోధుల ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ తదితరులు పాల్గొన్నారు.



## రాములవారి హుండీ లెక్కింపు

**ఆదాయం కోటన్నరపైనే భారీగావిదేశీ కరెన్సీ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 10/ అక్షరం న్యూస్ :**
శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంకు హుండీల ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం లభించింది. బుధవారం ఆలయ అధికారులు హుండీలు తెరవగా, రు. 1,52,59,499 నగదుతో పాటు 89 గ్రాముల బంగారం, ఒక కేజీ 20 గ్రాములు వెండి లభించింది. అంతే కాకుండా హుండీ లలో విదేశీ కరెన్సీ భారీగా లభ్యం కావడం విశేషం. యూ ఎస్ డాలర్స్ 624,సౌత్ ఆఫ్రిక ర్యాండ్స్ 450, ఆస్ట్రేలియా డాలర్స్10,యూ ఏ ఈ దిరామ్స్ 10,కెనడా డాలర్స్ 230,యూరోప్ యూరోస్ 30,కీర్గెనిస్తాన్ సోమ్స్ 130, ఒమన్ బైజ 100,సింగపూర్ డాలర్స్ 10, మలేషియా రిగ్గిట్స్ 11, సౌదీ అరేభియా రియాల్ 1, కువైట్ దినార్ 1, నేపాల్ రూపి 5 హుండీలలో లభించాయి.



## నేటి మహిళా లోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మ...

**ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీత లక్ష్మి..**
**ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 10 /అక్షరం న్యూస్ :**
భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట పటిమ నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి అన్నారు. చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకులు ఎన్.లీలావతి,సక్కుబాయి లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో డి సీతాలక్ష్మి మాట్లాడుతూ నాడు దొరల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ వీరోచితంగా పోరాడిందని అన్నారు. నాడు కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. చిట్యాల ఐలమ్మ పండించిన పంటను దొరలు దోచుకుంటుంటే కమ్యూనిస్టుల నాయకత్వాన చిట్యాల ఐలమ్మ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను కాపాడుకున్నదని గుర్తు చేశారు.నేటి మహిళాలోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మని ఆమె స్ఫూర్తితో మహిళా సమస్యలపై హక్కులపై చట్టాల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, పూర్ణిమ దేవి, ఏజే గౌతమి, ఐద్వా పట్టణ ఆఫీస్ బేరర్స్ జి రాధా, సక్కుబాయి, గడ్డం నాగలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు గణపతమ్మ, డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కీరాభిషేకం



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 10:**
భవన నిర్మాణరంగ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి మండలంలోని గోవర్ధనగిరి భవన నిర్మాణరంగ కార్మికులు బుదవారం కీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు మునిపట్ల నాగమౌళి, చెరుకు ఉప్పలయ్య ఎడ్ల రాజు: ముప్పిడి కృష్ణ యాదగిరి, రమేష్, సాంబరాజు, లవన్ కు మార్ ఎసోబ్, స్వామి, హేమంత్, ఎడ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఐలమ్మ స్ఫూర్తితో అన్యాయాలను ఎదిరిస్తూ ముందుకు సాగాలి

**సమత ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: మనమంతా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్, సమతా గ్రంధాలయ నిర్వహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. బుధవారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి వారు హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుంబిగించి తన పంటను కాపాడుకుందన్నారు. దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ సామాజిక వివక్ష అణిచివేత మీద అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నడిపిన అటువంటి చరిత్ర చాకలి ఐలమ్మదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్, సమతా సైనిక దళ్ రామగుండం ఇన్చార్జి గూడూరి లవన్ కుమార్, సభ్యుడు గన్న మహేష్, బెక్కం నిఖిల్ సాయి, బెక్కం సత్తయ్య, బెక్కం ఐల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగాచాకలి ఐలమ్మ వర్ధంతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 10:**
వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నాయకులు బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, ఎల్లేష్, యాదగిరి, వెంకటేశ్వర్లు, మాచారపు కిరణ్, విష్ణు, ఐలయ్య పాల్గొన్నారు

## మన్నెంపల్లిలో సిఆర్పిఎఫ్ జవాన్ కు ఘన సన్మానం

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 10 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో సిఆర్పిఎఫ్ జవాన్ గా ఇటీవల ఉద్యోగం సాధించిన తాళ్ళపల్లి కుమార్ ను బుధవారం గ్రామంలోని నేతకానీ యూత్ ఆధ్వర్యంలో శాల్వలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో నేతకాని యూత్ అధ్యక్షులు కమెరా నిరంజన్, ఉపాధ్యకుడు బౌతు అరుణేశ్వర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి




**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 10/అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జిల్లా ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వైఫల్యం వలనే రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుక ఉండగా మన రాష్ట్రానికి ఐదు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయని కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగానే రైతులకు రావలసిన యూరియా అందకపోవడంతో రైతులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఒకే ఒక ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం పైన కక్షతో రైతులను ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వవలసిన వాటా యూరియాను రైతులకు వెంటనే అందించాలని లేనిపక్షంలో బిజెపి నాయకుల ముట్టడిస్తామని సారంగపాణి హెచ్చరించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 10/అక్షరం న్యూస్:**
తెలంగాణ రైతంగ సాయుధ పోరాటగా యోధురాలు చాకలి ఐలమ్మ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జీ రామారావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో జన్మించిన చాకలి ఐలమ్మ బాల వివాహం చేసుకొని, దేశ్ముఖ్, రజకర్ల అలాచకాలను ఎదురు తిరిగి పోరాడిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ మూర్తి కొరకు విరోచితంగా పోరాడి తెలంగాణ తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కాయక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె నడిచిన బాటలోనే ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండల కేంద్రం లో చాకలి ఐలమ్మ 40 వా వర్ధంతి



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలో సాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, బాంఛన్ కాలముక్తా అనే రోజులు పోవాలని నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నిప్పుకనిక, దీరవనిత నేటి సమాజానికి స్ఫూర్తి అయిన మన తల్లి చాకలి ఐలమ్మ 40 వ వర్ధ%శీ%తి కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు ఈ కార్యక్రమం లో హిందూ వాహిని ఓదెల మండల అధ్యక్షులు శతల్ల కుమార్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం తీర్తల కుమార్ వంగరి చందు మేకల రవి బేరం తిరుపతి ఎంబడి సతీష్ ధాత రాకేష్ రామినినే శివ కందుల శ్రీనివాస శ్రీహరి శ్రీనివాస రెడ్డి హరీష్ రాజు

## బిజెపిలో వర్గ పోరు

### మండల అధ్యక్షుని పిలువ లేదని వాదన



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 10 (అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని పొత్కపల్లి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిజెపి సమావేశానికి మండల అధ్యక్షుడిని పిలువలేదని వాగివాదానికి దిగిన మండల అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ నిలదీశారు మండల అధ్యక్షుడు కి తెలియకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని క్రమశిక్షణకు మారుపేరైన బిజెపి పార్టీలో ఇలాంటివి జరగడం సమంజసమైన విషయం కాదని మండలంలో ఉన్న కార్యకర్తలను అయోమయంలో పడేయడమే కాక బిజెపి పార్టీపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయే విధంగా చేస్తున్నారని ఇది కేవలం ఒక సామాజిక వర్గం ఆదిపత్యం చలయించడం సరి అనేటువంటిది కాదని దీనిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా చేస్తానని అన్నారు బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా ఒక ఎంపీటీసీగా ప్రజాప్రతినిధిగా ఉన్న నన్ను దళితుడని అవమానించడం సరి అయినటువంటిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు

## బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10( అక్షరం న్యూస్ )**
ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల బెల్లంపల్లిలో ఎంఏ ఇంగ్లీష్,ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈ నెల 15వ తేదీలోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ , ఎం ఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులను సీట్లు ఉన్నాయనిపేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి కాను టీజీ సిపి గెట్-2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీవిద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...18, 19, 20వ తేదీల్లో వెబ్ ఆప్షన్స్..
ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యత గా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు. గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

## అటు అంబేద్కర్ జెండా గద్దె బస్సు పోయేది ఎట్లా



**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 10 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం కొమెర గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఆర్టీసీ బస్సులకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన రహదారిలో ఒకవైపు విగ్రహం, మరోవైపు జెండా గద్దె నిర్మించిన కారణంగా బస్సులు మలుపు తిప్పడం అత్యంత కష్టసాధ్యమైంది. ఇప్పటికే రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో బస్సులు సురక్షితంగా ప్రయాణించడం సమస్యగా మారింది. బడి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నడుస్తున్న ఓదెల మోడల్ స్కూల్ సర్వీసును కూడా డ్రైవర్లు తీవ్ర ర
తీవ్ర ఇబ్బందితో నడపాల్సి వస్తుందని బస్సు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు ఈ మార్గంలో బస్సుపై ఆధారపడుతున్నారు. అయితే విగ్రహం మరియు గద్దె నిర్మాణం కారణంగా రాకపోకలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ఇలా కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని బస్సు రాకపోకలకు అడ్డంకులు తొలగించి, రహదారి విస్తరణకు చర్యలు చేపట్టాలని డ్రైవర్లు, ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు సమర్ధవంతంగా స్పందించి సమస్య పరిష్కారం చేస్తే ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

## కాసిపేట 1 ఇంక్లైన్ పనులను పరిశీలిన పరిశీలించిన జనరల్ మేనేజర్ రాధాకృష్ణ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10( అక్షరం న్యూస్)**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మొదటిసారి గా కాసిపేట 1 ఇం
క్లైన్ అండర్ గ్రౌండ్ లో పనులను పర్యవేక్షించారు. సంస్థ మొక్క లక్ష్యాలను,
ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణ కూడిన ఉత్పత్తి తీసి సంస్థ కు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఆలోచించి,ఓపికతో అనుభవము కలిగిన వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట 1 గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని అన్నారు.గతంలో నేను కాసిపేట గనిలో పనిచేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టి గా పని చేసి లక్ష్యాన్ని అధిగమించేవారమని, ఉత్పత్తి తీసుకురావడానికి అందరు కలసికట్టుగా పని చే చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని అన్నారు. సరైన పని ముట్లను ఉపయోగించి,నైపుణ్యత తో పని చేయాలని,ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకునిరావాల
ని,గని లో రక్షణలో పని చేయాలని అప్పుడే అందరు సంతోషంగా ఉండ
డం వల్ల ఆర్థికంగా కూడా బలంగా ఉంటామని అన్నారు. మందమర్రి గ్రూపు ఏజెంట్ డి.రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడానికి అందరం కృషి చేయా
లని అన్నారు. మేనేజర్ డి.సతీష్ గారు మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేస్తామని, ఈ కార్యక్రమంలో కాసిపేట సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,ఖాన్ లు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**
చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో రజక సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.సంఘం అధ్యక్షులు సానగొండ సంపత్, ఉపాధ్యక్షులు సానగొండ సది, ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, సానగొండ కనకయ్య, సానగొండ నరసింహస్వామి, సంపత్, అల్వాల రాజేశం, సానగొండ కమలాకర్, పోతుగంటి శ్రీకాంత్, సానగొండ లక్ష్మణ్, గంగిపల్లి అంజయ్య, లక్ష్మణ్ తూముల శ్రీనివాస్, నాంపల్లి ఆంజనేయులు. రాగుల శ్రీనివాస్ సుధాగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు.

## ఎన్టిపిసి రామగుండం అన్ని యూనిట్లలో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
2600 మెగావాట్ల రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో బుధవారం అన్ని యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. 500 మెగావాట్ల ఆరవ యూనిట్ వార్షిక మరమ్మత్తుల దృష్ట్యా నిలిపివేసిన కారణంగా ఈ యూనిట్ మినహా మిగతా అన్ని యూనిట్లను పూర్తిస్థాయిలోడుతో నడిపిస్తున్నారు. నిన్నటి వరకు నిలిచిపోయిన 200 మెగావాట్ల మూడవ యూనిట్లో కూడా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. విద్యుత్తు డిమాండ్ లేకపోవడంతో గత వారం రోజులుగా ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి వేశారు. కేవలం రెండు యూనిట్లు మాత్రమే నడిపించారు. తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ లోని రెండు యూనిట్లు కూడా ప్రస్తుతం విద్యుత్పత్తి చేస్తున్నాయి. మొన్నటి వరకు నిలిపివేసిన 800 మెగావాట్ల రెండవ యూనిట్ లో కూడా పవర్ జనరేషన్ జరుగుతోంది. మధ్యాహ్నవేళ సగం లోడుతో నడుస్తున్న యూనిట్లు రాత్రి పూట పూర్తిస్థాయి విద్యుత్ పత్తి చేస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెంచుకున్నట్టు భావిస్తున్నారు

## సాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దాం



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)**
సాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు ఈ సందర్భంగా సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సాకలి ఐలమ్మ ఆశయ బాటలోనే మనమందరం నడవాలని సాకలి అయిలమ్మ ఒక వీర వనిత అని అన్నారు ఈ కార్యక్రమంలో కందుల అశోక్ పటేల్ పల్లపు కొమురయ్య కాసారపు శ్రీనివాస్ గౌడ్ గాజుల శివశంకర్ ఆసరి కొమురయ్య తొట్ట రాజ కొమురయ్య మాకోటి లక్ష్మయ్య కనుకుంట్ల కనకయ్య మాడుగుల జైపాల్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)
ఓదెల మండలం కొలనూరు గ్రామంలో రైతుల కోరిక మేరకు పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొలనూరు గ్రామంలో నూతన సింగిల్ విండో కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ఈ సందర్భంగా రైతుబిడ్డ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి విజయపాల్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా విజయపాల్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణ రావు
ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ ,ఆళ్లసుమన్ రెడ్డి, మూలప్రేమ్ సాగర్ రెడ్డి, విజేందర్ రెడ్డి , బైరి రవిగౌడ్, సామ డిల్లిశంకర్, కుంచం మల్లయ్య, ఆకులమహేందర్ తదితరులు పాల్గొన్నారు

### నూతనంగా వచ్చిన బ్యాంకు మేనేజర్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)**
ఓదెల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి సన్మానించిన మార్గ సతీష్ గౌడ్, బొంగలు సమయ గౌడ్ రేగుల మహేందర్ తోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# బి.ఆర్.ఎస్. వారసత్వ పోరు !

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్, 10**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

ఒక్కసారి జీవితంలో ఒడి పోయి చూడు ఈ సమాజం ఏంటో నీకర్థం అవుతుందనే ఫిలాసఫీ కు నిలువుటద్దం లా తెలంగాణ రాష్ట్ర సమితి లో జరుగుతున్నపరిణామాలు కనబడుతున్నాయి.తెలంగాణ లో ఓ వెలుగు వెలిగిన భారత రాష్ట్ర సమితిలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కుటుంభ వ్యవహారాలతో మొదలైన వివాదాలు పార్టీ ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా మలుపులు తిరుగుతూ ఎందరినో చుట్టేస్తూ విమర్శల పర్వంతో ముందుకు సాగుతుంది. అధికారంలోకి రాకముందు నాకు స్వంత ఇల్లు కూడ లేదని చెప్పిన నేతలే అధికారం రాగానే చాలా తక్కువ సమయం లోనే వందల కోట్లకు అధిపతులు గా మారి పెద్ద పెద్ద కంపనీలకు ఒనర్లు గా ఎదగడం అందరికీ విధితమే. అధికార అండతో సాఫీ గా సాగుతున్న జీవితాల్లో అనుకోని రీతిలో అధికారానికి దూరమవ్వడంతో అలజడి మొదలయ్యింది. పైగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ బి..ఆర్.ఎస్. అవినీతి ను ప్రశ్నించడం, మరో వైపు గులాబీ బాస్ ఆరోగ్య సమస్యలు, ఇవి కాకుండా మాజీ ముఖ్య మంత్రి కూతురు కవిత లిక్కర్ కేసులో అరెస్టవ్వడం, జైలు నుంచి బెయిలు దొరకడం వరకు సాగిన సమస్యల పర్వం. ఒక వైపు ఉంటే మరో వైపు అనూహ్య పరిణామాల మద్య ఒక్క సారి గా కవిత తిరుగుబాటు జెండా ఎగురవేయడం, బాహాటంగా ప్రశ్నించడం, అందుకు పార్టీ క్రమ శిక్షణ చర్యలు అంటూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం అన్నీ చక చకా జరిగిపోయాయి. కె.సి.ఆర్ తర్వాత ఎవరు అనే పోటీ అంతర్గతంగా మొదలయ్యిందని జరుతున్న పరిణామాల తో అర్ధం అవుతుంది. పార్టీ లోని పెద్ద స్థాయి నేతల మధ్య పదవుల పోటీ మొదలయ్యిందని, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చలు మొదలయ్యాయి. అయితే ఇంత జరుగుతున్నా పార్టీ అధినేత ఇంకా మౌనం పాటించడం అంతు చిక్కని విషయం. అయితే సమస్య ఆస్తుల గురించా లేక అందరూ అనుకుంటున్నట్లు రాజకీయ వారసత్వం గురించా! అనే విషయం లో ఇంకా క్లారిటీ లేధు. కవిత కు ఏమి కోరుకుంటుంది. సమస్య ఎక్కడ మొదలయ్యింది, అనే విషయాలే నేడు హాట్ టాపిక్. ఈ విషయం లో ఇంకెన్ని విషయాలు బయటికి వస్తాయో, ఎవరెవరు కవిత సంధించే బాణాలకు బలవ్వ బోతున్నారో, రాజకీయంగా ఎంత మంధి కు ఉచ్చులా చుట్టేస్తుంధో అనే గుబులు బడా నేతల్లో లేక పోలేధు. అదే బడా నేతల తో అనుసంధానంగా ఉన్న జిల్లా నేతలు కూడా కొంత గుబుల్లో ఉన్నారనేది తిరస్కరించలేని నిజం. అందుకు తగినట్లు గానే రాబోయే సమయం లో ఎవరు ఏ పక్షాన నిలబడుతారో, ఇప్పుడే లోకల్ లీడర్స్ లో గుస గుస లు మొదలయ్యాయి. టిక్కెట్ ఆశించి భంగ పడిన వారందరికి కవిత షెల్టర్ గా మారే ఆస్కారం ఉందని. తాను లేని పార్టీ మనుగడ కూడా లేకుండా చేయాలనే ఉద్దేశ్యపూ దిశగా కవితా అడుగులు వేయొచ్చని రాజకీయ పండితులు అంచనా. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉంది.





అప్పటి వరకు తనను తాను బలోపేతం చేసుకునే విధంగా కవిత అడుగులు వేస్తుందని విశ్లేషణలు మొదలయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ ఘటనపై ప్రజలు మిశ్రమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు . కొందరు యువ నాయకత్వానికి మద్దతుగా ఉండగా, మరికొందరు పార్టీలో అసహనం పెరుగుతోందని విమర్శిస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు ఈ కవిత ఎపిసోడ్ కారణంగా బీఆర్ఎస్ పార్టీ లోని అసమ్మతి, వ్యతిరేక వర్గాల ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిప్రాయ పడుతుండగా , కె.సి.ఆర్.ఆరోగ్యంగా ఉన్నంత వరకు బి.ఆర్.ఎస్.వెలుగుతుందని కె.సి.ఆర్.లేకుండా బి.ఆర్.ఎస్. భవిష్యత్తు ను ఊహించడం కష్టమని పార్టీ యువ నేతలు, కార్యకర్తలు, ఆందోళన తో పరిస్తితులను నిశితంగా గమనిస్తున్నారు. కవిత రేపిన ఈ సుడిగాలి ఎన్ని మలుపులు తిరిగి ఎక్కడ విశ్రమిస్తుందో సమయమే సమాధానం ఇవ్వాలి.

## మురికికూపంలో చందానగర్ రైల్వే అండర్పాస్ బ్రిడ్జి...!

### ధర్నా చేసిన బిఆర్ఎస్ నాయకులు -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 10**
**అక్షరం ప్రతినిధి**



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి- చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు, యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారానగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు, అనంతరం శివాజీ నగర్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర చాకలి ఐలమ్మ 45 వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు, లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, పాపిరెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి చరమగీతం పాడాల్సివస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 16న జాబ్ మేళా నిర్వహణ

### -జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -10 అక్షరం న్యూస్!**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపెల్లి జిల్లా నందు గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 16న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో 20 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు బైక్, పాన్ కార్డు, ఆండ్రాయిడ్ మొబైల్ తప్పనిసరిగా ఉండాలని, పోస్టులకు ఇంటర్ , డీగ్రి, ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8096434123, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ

### ... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -10 అక్షరం న్యూస్,, ,**

తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో రెండవ స్థానం సాధించిన జెడ్ పి హెచ్ ఎస్ పెనుగొండ విద్యార్థిని లత




మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 10/అక్షరంన్యూస్ :- మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ10వ తరగతి విద్యార్థిని గుగులోతు లత, క్వాంటం కంప్యూటింగ్ యుగం ప్రారంభం అవకాశాలు సవాళ్లు అనే అంశంపై మహబూబాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో ద్వితీయ స్థానాన్ని సాధించింది.ఇదే కార్యక్రమంలో మరో విద్యార్థిని యాస్మిన్ సుల్తానా పాల్గొని ప్రతిభ చూపింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. యాదగిరి,ఇంచార్జి హెడ్మాస్టర్ అంజయ్య,డాక్టర్ వి.గురునాధరావు,హుసేన్, వెంకటగిరి సత్యం, రవికుమార్,భీముడు,శ్రీనివాస్ రావు,కిషన్,భాస్కర్,విజయచందర్,వీరేందర్, భాగ్యలక్ష్మి లతను అభినందిస్తూ ఆమె కృషి, నైపుణ్యం,విజ్ఞానాన్ని ప్రశంసించారు.వీరికి గైడ్ టీచర్ గా వ్యవహరించిన డా.వి. గురునాధరావును అభినందించారు.కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉపన్యాస పోటీలో చిట్యాల రమ్య ద్వితీయ బహుమతిని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు నుండి అందుకున్నది. ఈమెకు గైడ్ టీచర్ గా సత్యం వ్యవహరించారు.హెడ్మాస్టర్ అండ్ టీచర్స్ ను అభినందించారు.ఈ విజయాలు పాఠశాలకు గర్వకారణమని మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహణ

### .... జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -10 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని లిజిల్లా విద్యాశాఖ అధికారి మాధవిలి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.మండల స్థాయిలో జరిగిన టీ.ఎల్.ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన 10 మంది ఉపాధ్యాయులు (ప్రతి మండలానికి 10 మంది) జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 140 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టీ.ఎల్.ఎం మేళ లో పాల్గొనాలని, జిల్లా స్థాయిలో 8 టీ.ఎల్.ఎం లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన ప్రతి ఉపాధ్యాయులు ఒక టీ.ఎల్.ఎం ను మాత్రమే ప్రదర్శనకు తీసుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 11 న జిఎం ఆఫీస్ బి గెస్ట్ హౌస్ చౌరస్తా నుంచి

# భారీ వాహనాలకు దారి మళ్లింపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఈనెల 11న ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జి.ఎం. ఆఫీస్ చౌరస్తా మరియు బి గెస్ట్ హౌస్ చౌరస్తా వద్ద ఉన్న హైటెన్షన్ వైర్లు క్లియర్ చేసే పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ మార్గముల్లో కొన్ని మార్పులు చేయనున్నట్టు రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వివరించిన మార్గ మళ్లింపులు ఇలా ఉన్నాయి:మున్సిపాలిటీ చౌరస్తా నుండి మంచిర్యాల వైపు వెళ్లే భారీ వాహనాలు తాత్కాలికంగా మళ్లించబడతాయి.మంచిర్యాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు మిలీనియం క్వార్టర్స్ క్రాస్%-%ఫైన్‌లైన్ చౌరస్తా%-%గాంధీ చౌరస్తా%-%మున్సిపల్ చౌరస్తా%-%ఆర్టీసీ బస్టాండ్ వరకు మాత్రమే రాకలవు.లారీలు, భారీ వాహనాలు ఫ్లైఓవర్ కింద నుంచి %రాజీవ్%-4 మార్గం గుండా మేడిపల్లి చౌరస్తా చేరుకుని అక్కడి నుండి హైవే రోడ్డును ఎక్కాలి.కరీంనగర్ నుండి మంచిర్యాలకు వెళ్లే రెండు చక్రాల వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు నుండి గంగానగర్ ఫ్లైఓవర్ ద్వారా మంచిర్యాలకు వెళ్ళవచ్చు.ప్రజలు ఈ తాత్కాలిక మార్గమార్పులకు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో బుధవారం గంట సత్తయ్య ఆధ్వర్యంలో దొడ్డుపల్లి మల్లేష్ రిటైర్డ్ జమేదార్, , భార్య అయిన దొడ్డుపల్లి సరోజ 6 వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గంట సత్తయ్య డైరెక్టర్ మాట్లాడుతూ దివంగత దొడ్డుపల్లి సరోజ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమంలో ఉన్న 25 మంది ఆశ్రమవాసులు భగవంతుని ప్రార్థిస్తూ ఈశ్వరుని ప్రార్థించినారు. ఈ సమావేశమునకు డైరెక్టర్లు మాధవరెడ్డి, జాక సత్యనారాయణ పాల్గొన్నారు.

# పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరోగ్యంపై అవగాహన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర బాల పథకం (మిషన్ వాత్సల్య), సఖి, హబ్, మరియు నాసాముక్త్ భారత్ సంయుక్తంగా బాలల హక్కులు మరియు ఆరోగ్యంపై అవగహన కార్యక్రమం బుధవారం జరిగింది. బాలల పరిరక్షణ అధికారి కనకరాజు మాట్లాడుతూ, బాలలకు విద్య, ఆరోగ్యం, రక్షణ, మరియు సమాన అవకాశాల హక్కులు ఉన్నాయని, వీటిని కాపాడటం ద్వారా వారి సంపూర్ణ వికాసం సాధ్యమని తెలిపారు. బాలికల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, సమతుల ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వివరించారు. బాలల హక్కులు మరియు ఆరోగ్య సంరక్షణ ద్వారా సురక్షిత, ఉన్నత భవిష్యత్తును నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు.అలాగే, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మరియు బాలలపై లైంగిక వేధింపులపై అవగహన కల్పించారు. బాలలు ఎదుర్కొనే సమస్యలకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ ఓ స్వరూప మేడం, ఐ సి పి ఎస్ %ఎ% సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**తాను చదివిన స్కూల్ సందర్శన మరువలేనిది.**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య.**




**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

**సింగరేణి మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య తక్షణమే పరిష్కరించకుంటే**

# గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆఫీసులు ముట్టడి చేస్తాము




## మారుపేర్ల సమస్య పరిష్కారం కోసం తక్షణమే సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడండి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి లో మారుపేర్ల సమస్య పరిష్కరించడానికి తక్షణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడాలని, ఈ సమస్యలను పరిష్కరించడానికి గట్టి ప్రయత్నం చేయాలని సింగరేణి కార్మికుల పిల్లలు కోరారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

సింగరేణి లో గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ కార్యాలయానికి మారుపేర్ల పరిష్కారంపై అడగడానికి ప్రశ్నించడానికి మా బాధలు మొరపెట్టుకొని వేడుకోనీ విజ్ఞప్తి చేయడానికి వెళ్ళాం. మాకు సరైన సమాధానం చెప్పకుండా సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మారుపేర్ల విజిలెన్స్ మార్పు వెంటనే చేస్తాం మమ్మల్ని నమ్మండి మాకు ఓట్లు వేయండి లేకపోతే రాజీనామా చేస్తాం. మాది ఎర్రజెండా మేము మాట మీద నిలుచుంటాం. అని ప్రగల్భాలు గొప్ప గొప్ప మాటలు చెప్పిన సీతారామయ్య గారు మాట తప్పినారు. సమస్య పరిష్కారం పై మేము గోదావరిఖనిలో ఉన్నటువంటి ఏఐటీయూసీ భాస్కర భవన్ ముట్టడి చేస్తే మేము బయట గేటు ముందు ఉంటే తాను ఏమో లోన ప్రెస్ మీట్ లు పెట్టి సింగరేణిలో రాజకియ జోక్యం జరుగుతుంది అని ఒకపక్క అంటాడు. మరోపక్క మేము వెళ్లి అడిగితే మా పరిధి కాదు ఇది ప్రభుత్వం చేయాల్సిన పని అని సమాధానం చెప్తున్నారు. ఇది రెండు నాలుకల జోక్యం కాదా.అయ్యా సీతారామయ్య గారు ఈ ప్రెస్ మీట్ ద్వారా మిమ్మల్ని అడిగేది ఒకటే దయచేసి ప్రభుత్వం చేతిలో ఉన్నది అని అన్నారు కాబట్టి తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరి కార్మికులకు సంబంధించిన ప్రధానమైన సమస్య ఈ మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పైన పరిష్కారం చూపించండి.. సూటిగా ఇప్పుడు ఒకటే అడుగుతున్నాము కాలయాపన చేయవద్దు. లేదా మాకు ప్రభుత్వం స్పందన లేదు సానుకూలంగా లేదు అన్నట్లయితే తక్షణమే కార్మికుల హక్కుల కోసం వెంటనే పోరాటాలు మొదలుపెట్టండి దానికి సాక్షాత్తు మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల కార్మికుల పిల్లలు మరియు రిటైర్డ్ కార్మికులు మీ వెంట నడుస్తాము.

మీరు సింగరేణి నీ ఒత్తిడి చేసిన లాభం లేదు అని తెలిసి కూడా కావాలని ఏదైతే స్ట్రక్చర్ మీటింగ్లో పెట్టినటువంటి ఒప్పందాలను కుదురుచండి. అంటే యాజమాన్యం సాదాసీదా చెప్తూనే వస్తుంది ఇది ప్రభుత్వం పాలిసీకి సంబంధించినది అయ్యా సీతారామయ్య గారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామని అంటున్న కూడా ప్రభుత్వం సహాయం తీసుకోకుండా ఇటీ మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య ఎలా పరిష్కారిస్తారు అని దీనికి సమాధానం మిమ్మల్ని కార్మికులందరూ కూడా అడుగుతున్నారు. ఇటి ప్రెస్ మీట్ లో లక్క శ్రావణ్ గౌడ్, జక్కు శ్రావణ్, పార్థపల్లి హరీష్, వంగ సంతోష్, సందీప్, ఇంచంపల్లి ఓం ప్రకాష్, డిష్ బాబు, పుట్ట సత్యం, సంతోష్, వంశీ, ధనాడ రాజు, మోత్కూరి రవికుమార్ తదితరులు మారుపేర్ల కార్మికుల పిల్లలు ప్రెస్మీట్లో పాల్గొన్నారు.

# 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లడూతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వాణిశ్రీ అన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలలో మహిళలు మరియు యుక్త వయస్సు అమ్మాయిలకు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు ఈ ఆరోగ్య శిబిరాలలో వైద్య కళాశాలల్లో మరియు జిల్లా ప్రధాన ఆసుపత్రి, సి. హెచ్.సి. లలో పనిచేసే గైన కాలజీ, నేత్ర , ఈ. ఎన్. టి., డెర్మటాలజి, సైక్రియాటిక్, డెంటల్ తదితర వైద్యులు మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారని మరియు ప్రైవేట్ ఆసుపత్రుల స్పెషలిస్ట్ డాక్టర్లు కూడా ఐఎంఏ సహకారంతో పాల్గొంటారు అని అన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల దర్వాజా ముహూర్త కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా బాదావత్ పవన్ కళ్యాణ్

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 10/అక్షరం న్యూస్ :-**

సబ్ స్టేషన్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల దర్వాజా ముహూర్తం కార్యక్రమం ఇంద్రమ్మ ఇండ్ల లబ్బిదారులు భూక్య జ్యోతి మరియు గూగులోతు మాలి ఇండ్లకు దర్వాజ ముహూర్తం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాదావత్ పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణాలతో నిరుపేదలకు గూడు నిలబడిందని





కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం కోసం పాటుపడే అటువంటి పార్టీ అని వారు అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గుగులోతు శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తండావాసులు పాల్గొన్నారు.

# పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంగన్వాడి సూపర్వైజర్ల పనితీరు పై తీవ్ర ఆగ్రహం**

**సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-10 అక్షరం న్యూస్**

జిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్లు పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు తప్పవని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి హెచ్చరించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు. క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేస్తూ నిర్లక్ష్యంగా పనిచేస్తున్న సూపర్వైజర్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో కనీసం 15 మంది పిల్లలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ద అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారుగత 10 నెలలుగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులలో మార్పు రావడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనిచేయాలని ఉద్దేశం ఉంటే పెద్దపల్లి జిల్లాలో కొనసాగాలని లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని కలెక్టర్ సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇకనైనా మార్పు రాని పక్షంలో సంబంధిత సూపర్ వైజర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.

అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల స్థితిగతులను పరిశీలిస్తే అధికారులు జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారని తెలుస్తుందని, ఈ పద్ధతి మారాలని సూపర్వైజర్ స్థాయిలో పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ లు అలేఖ్య , పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 19న ఎన్టిపిసి అధికారుల స్పందన క్లబ్ ఎన్నికలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల అధికారుల రిక్రియేషన్ క్లబ్ స్పందనకు ఈ ఏడాది ఈనెల 19న ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎందుకుగాని ఎన్టిపిసి యాజమాన్యం ఎన్నికల అధికారిగా శ్రీనివాసు ను నియమించింది. మొత్తం 450 మంది అధికారులు ఓటర్లుగా ఉన్న ఈ క్లబ్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతాయి. సెక్రటరీ జాయింట్ సెక్రటరీ కోశాధికారి ఐదు కమిటీ నెంబర్లకు గాను ఎన్నికల నిర్వహిస్తారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ ఫారాలు అందజేస్తున్నారు. పోటీ ఎక్కువగా ఉంటే రహస్య బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారు.

లేదా ఏకగ్రీవంగా ఎన్నికలు జరుగుతాయి. ఉద్యోగులకు జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఉండగా క్లబ్ కార్యవర్గ పదవీకాలం కూడా ఇటీవల పూర్తయింది. అయితే గుర్తింపు నేను ఎన్నికలు ఈ నెలలో జరుగుతున్నందున అక్టోబర్లో జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# బాల్ బ్యాట్మెంటన్

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన నసీమా

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 10:**

హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల బాలికల బాల్ బ్యాట్మెంటన్ సబ్ జూనియర్ పోటీలలో మండలంలోని ఖిలా షాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎండినసీమా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. జనగామలో ఈ నెల 13, 14 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో ఆమె పాల్గొననుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన నసీమాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవిందర్, పిజికల్ డైరెక్టర్ సోమన్న, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ అభినందించారు.



# పారిశుద్ధ కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గత కొంతకాలంగా పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఆరేపల్లి చంద్రయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యం వల్ల చనిపోగా ఈరోజు వారి కుటుంబాన్ని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది మరియు వార్డ్ ఆఫీసర్ల తరపున 20,000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈకార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మనోహర్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్,కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 10/అక్షరం న్యూస్ :-**

సిపిఎం పార్టీ మండల కమిటీఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ (చాకలి) వర్ధంతి సందర్భంగా,విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తి నేని పాపారావు,మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ నిజాం నవాబు, రజాకార్ల అండతో దొరలు దేశముకులు తెలంగాణ పల్లెలపై పడి,వెట్టి చాకిరి, దోపిడి,దౌర్జన్యాలు పరాకాష్టకు చేరిన సందర్భంగా,ఆంధ్ర మహాసభ,పిలుపు అందుకొని రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధాలు,ఎర్రజెండా చేతబట్టి,పోరాడిన గొప్ప పోరాట యోధురాలు పోరాట స్ఫూర్తిని తీసుకొని పాలకవర్గాలు చేస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆంధ్ర పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి,కావటి నరసయ్య,నీరుటి జలంధర్, అల్పుగొండ సావిత్ర, సోమవరపు ఎల్లయ్య,ముద్ర కోళ్ల సారయ్య, నాయక్,కాబట్టి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియానే రైతులు వాడాలి -ఎమ్మెల్యే

**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 10 (అక్షరం న్యూస్ )**

రైతులు నానో యూరియా వాడితే మంచి ఫలితం ఉంటుందని మరియు నానో యూరియా వల్ల మొక్కలపై స్ప్రే చేయడం వల్ల చీడపురుగుల నివారణ కూడా జరుగుతుందని అన్నారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొత్కపల్లి ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఫర్టిలైజర్ గోదామును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూకొలనూరు గ్రామంలో ఫర్టిలైజర్ గోదామును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతులకు యూరియా అందించాలని అన్నారు. బిజెపి 8 మంది ఎంపి లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారితో కొట్లాడి రాష్ట్ర రైతంగానికి యూరియాను అందించాలని కోరారు అలాగే రైతులకు విజ్ఞప్తి పంటలకు నానో యూరియా వాడితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. మరియు నానో యూరియా వల్ల మొక్కలపై పిచికారీ చెయ్యడం వల్ల చీడ పురుగులు వివరించవచ్చని అన్నారు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,గోపు నారాయణ రెడ్డి,ఢిల్లీ శంకర్,బైరి రవి,మల్లన్న,జై పాల్ రెడ్డి,గుండేటి ఐలయ్య ఆకుల మహేందర్ మరియు సింగిల్,మార్కెట్ డైరెక్టర్లు మరియు రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..






# బిజెపిలో భారీ చేరికలు

## కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు షాక్

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్)**

బుధవారం బిజెపి పార్టీలో మండలంలో వివిధ గ్రామాల నుంచి దాదాపు 100 మంది బిజెపి కండువా కప్పుకున్నారు అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో బిజెపి పార్టీ మండల బిజెపి ప్రబారి కొమ్ము తిరుపతిఆధ్వర్యంలో భారీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి మరియు నల్లా మనోహర్ రెడ్డి హాజరయ్యారు సందర్భంగాజిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మరియు గుజ్జుల రామకృష్ణారెడ్డి మరియు నల్ల మనోహర్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ మ రియు కాంగ్రెస్ పార్టీ లనుండి దాదాపు 100 మంది పార్టీలో చేరారు చేరిన వారందరికీభారీ చేరికలు జరిగాయి పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ కాంతాల సమ్మిరెడ్డి నాంసానిపల్లి ఉప సర్పంచ్ విరవేణి రమేష్ జెడి శివకుమార్ కనగర్తి గ్రామం బాయమ్మ పల్లె గ్రామం నుండి దాదాపు 30 మంది మహిళలు టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నుండి దాదాపు మండలం నుండి 100 మంది బిజెపిలో చేరారు ఈ సందర్భంగా . బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల ను నాయకులు గా చేసే పూర్తి బాధ్యత పెద్దపల్లి బీజేపీ నాయకత్వం తీసుకుంటుందని అన్నారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ లా పాలనా చూసి విసిగిపోయారని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రుణమాఫీ సన్న వడ్లకు బోనస్



విషయంలో గాని కౌలు రైతుల విషయంలో గానీ ఏ ఒక్క రైతుకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు రైతులని మోసం చేసే అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిరుద్యోగుల లను మోసం చేసిందని తెలంగాణ లో ఉన్నటువంటి సబ్బన్న వర్గాల ను ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కేంద్రం యూరియా తెలంగాణకు సరిపడా యూరియా ఇస్తున్న కానీ ఇచ్చినటువంటి యూరియాని సరైన క్రమ పద్ధతిలో రైతులకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెటింగ్ చేస్తుందని అన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రానున్న ఎన్నికల్లో లో బూత్ స్థాయి నుండి వాడు మెంబర్లుగా సర్పంచ్ గా ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా బిజెపి కార్యకర్తలను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మీస అర్జున్ రావు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కడారి అశోక్ రావు ఓదెల మండల మాజీ ఎంపీపీ కూనరాపు రేణుక దేవి బీజేపీ సినీయర్ నాయకులు యువ మోర్చా నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..





మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 10/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఐకెపి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వానాకాలంలో బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



బోడ కాకరకాయ  చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ( ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలంలో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు.ోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ప్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది.బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిసుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు.బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు.బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

## రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు  మినరల్స్ (%వీఱఅవతీaశ్రీం%), ఫైబర్ (%ఖీఱఎవతీ%) లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. దయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

## జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



ఎ జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది  శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగ నిరోధక వ్యవస్థకు..జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.మెదడు ఆరోగ్యానికి..జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## షుగర్ పేషెంట్స్.. ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను లు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం.

అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

మలబద్ధకం నివారణకు..రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు నియంత్రణకు..బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

# కనిపించకుండా పోయిన మాజీ ప్రధాని ఓలి

**రాజీనామా చేసిన ఓలి ఆచూకీ తెలియదన్న ఆర్మీ**

ఖాట్మండ్,సెప్టెంబర్10 జెన్-జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడించింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి

వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడించలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడించింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు- సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

# నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

**పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు**

ఖాట్మండ్,సెప్టెంబర్10నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పోఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పోఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

# జనహిత అన్నపూర్ణ 358 వ సారి అన్న దాన కార్యక్రమం....

బెల్లంపల్లి, సెప్టెంబర్ 10( అక్షరం న్యూస్)

బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్న దాన కార్యక్రమం 358 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 358 వ సారి దాత కీ.శే. బొద్దున సౌజన్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.









# యూరియా కోసం హరిగోశ పడుతున్న రైతులు అయ్యా ఒక బస్తా ఇప్పించండి




ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్) పంటను కాపాడుకునేందుకు యూరియా బస్తా కోసం హరిగోశ పడుతున్న రైతులు చేను సెలుకలు పంట పొలాలు విడిచిపెట్టి నిద్ర ఆహారాలు లేక యూరియా వస్తా కోసం రాత్రానక పగలనకా క్యూ లైన్ లో నిలబడి తీరా దగ్గరికి వస్తున్న తరుణంలో యూరియా అయిపోవడంతో అయమయంలో రైతులు ప్రజా పాలనలో రైతుల కష్టాలు అంతింత కాదని రైతులు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని నమ్మి ఓటు వేసినందుకు తమకు తామే శిక్షించుకోవడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యూరియా దొరకక అల్లాడుతున్న మమ్మల్ని పోలీసుల బెట్టి తరిమి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఏమో సమృద్ధిగా యూరియా ఉన్నదని చెప్తుంటే కిందిస్థాయికి వచ్చేసరికి యూరియా దొరకడం లేదని యూరియా పొలానికి వెయ్యకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఈ పాపం ప్రభుత్వానికి తాకక మానదని రైతు ఏడ్చిన ప్రభుత్వం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఏ రోజు కూడా బాగుపడలేదని రైతుల కన్నీరు రాష్ట్ర ప్రభుత్వానికి తప్పకుండా తగులుద్దని రైతులు శాపనార్ధాలు పెడుతున్నారు బుధవారం ఓదెల మండలంలోని కొమిర గ్రామపంచాయతీ కార్యాలయంలో అదే విధంగా కొలనూరు రైతు వేదికలో అనేక మంది రైతులు అవస్థ పడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సమృద్ధిగా ఎరువులు అందించి పంటను కాపాడి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

**రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్**

**సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్**

ఖాట్మండ్,సెప్టెంబర్10 హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

హైదరాబాద్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్)

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు

**పదేపదే సిఎం రేవంత్,మంత్రుల ప్రదక్షిణలు**

హైదరాబాద్,సెప్టెంబర్10( అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన

తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు.

ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి. ఫోన్‌లో మాట్లాడడడానికి ఉండదు. కేవలం వ్యక్తిగతం గా పరదా చాటున మాట్లాడాల్సిందే.ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యూడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ మిగిలే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నప్రతిసారీ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి వెళ్లిన ప్రతిసారీ చర్చలు జరుపుతారు. అనేక సమస్యలు ప్రస్తావిస్తారని తెలుస్తోంది. కానీ పెద్దగా ఫలితం ఉండడం లేదు. మంత్రివర్గ విస్తరణ పూర్తిస్థాయిలో జరగలేదు. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు నేటికీ మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

**ఆక్రమణదారుల్లో గుబులు**

హైదరాబాద్,సెప్టెంబర్10: రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసీ ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసీ వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసీలో ఇల్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసీ ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్లలో మూసీ ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసీ ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసీ ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసీలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



-వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్)

భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని చౌటుప్పల పట్టణం లోని బస్టాండ్ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడుతూ కొంగు నడుము చుట్టి దేశ్ ముఖి దొరలని తరిమికొట్టి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీరశాలి చాకలి ఐలమ్మ అని ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ముకుటులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య, అంజయ్య, పాలమాకుల అశోక్, కానుగు శివ, మలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కల రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



హైదరాబాద్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్)

రాచకొండ సిపి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చౌటుప్పల్ పట్టణంలోని జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాల, నలంద డిగ్రీ, అరబిందో జూనియర్ కళాశాల లో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ సంతోష్ పాల్గొని విద్యార్థులకు రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలను, ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. మితి మీరిన వేగం ప్రాణాలకే ప్రమాదమన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, మద్యం తాగి డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇటువంటి విషయాలను మీ చుట్టుపక్కలవారికి తెలియచేయాలని సూచించారు. మైనర్లు వాహనాలను నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఆబైక్ యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. చిన్న పిల్లలు రోడ్ను దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నరసింహారావు, రమేష్ పిసి, గాంధీ హెచ్ జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముందుగుల యాదయ్యకు పదోన్నతి



హైదరాబాద్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్)

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ముందుగుల యాదయ్య పరిశ్రమల శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలో జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతల ను బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉరుమట్ల గ్రామం లోని జడ్పిహెచ్‌ఎస్ లో కలిసి 1981-82లో 10వ తరగతి చదువుకున్న సహ పాఠశాల స్నేహితుల సంఘం ప్రతినిధులు, గ్రామానికి చెందిన పలువురు స్నేహితులు ముందుగుల యాదయ్యకు అభినందనలు తెలియజేశారు. ఉరుమడ్ల గ్రామానికి చెందిన వారు ఉన్నత పదవుల్లో కొనసాగడం గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

**ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మఠాష్**

**చాకలి ఐలమ్మకు వేముల నివాళి**

నిజామాబాద్,సెప్టెంబర్10: సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమిందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు.

# ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ బోణీ




ఆసియా కప్ లో ఆఫ్ఘానిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్-బిలో తొలి విజయాన్ని ఆఫ్గాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్గాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్గాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్గాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్గాన్ కు అప్పగించింది. బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్గాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. బౌలింగ్ లో ఒక వికెట్ తీసి, అర్ధ సెంచరీ చేసిన ఒమర్జాయ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.


## మెగాస్టార్‌ను కలుసుకున్న పూరిసేతుపతి బృందం



అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా ప్రాజెక్ట్ 'పూరి సేతుపతి'. విజయ్ సేతుపతి హీరోగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌లో టబు హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటు-ండగా.. తాజాగా ఈ చిత్రయూనిట్ మెగాస్టార్ చిరంజీవిని కలుసుకుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం అనిల్ రావిపూడితో కలిసి మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమాను తెరకెక్కిస్తు న్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుండగా.. ఈ సినిమా పక్కనే షూటింగ్ జరుపుకుంటు-న్న 'పూరి సేతుపతి' టీ-మ్ చిరుని కలుసుకుని ఆశీస్సులు తీసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోను చిత్రబృందం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇందులో నటు-లు చిరంజీవితో పాటు- విజయ్ సేతుపతి, టబు, నయనతార, ఛార్మీ తదితరులు ఉన్నారు.

## కిష్కిందపురి నచ్చకుంటే చిత్రసీమ వదిలేస్తా

**హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం**




బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరో యిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా -ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంట్టంల్గ÷న్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫిల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి బెల్లం స్టార్ మాటలు ఎంతవరకు నిజమవుతాయో రెండు రోజుల్లో తెలుస్తుంది.

## పృథ్వీ షాకు కోర్టు జరిమానా

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షాకు ముంబై కోర్టు షాకిచ్చింది. ముంబైలోని డిండోషి సెషన్స్ కోర్టు క్రికెటర్‌కు రూ.100 జరిమానా విధించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించని కారణంగా, బదులు ఇవ్వకపోవడంతో కోర్టు చర్యలు చేపట్టింది. కోర్టు గతంలో పృథ్వీ షాకు కౌంటర్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ అతని నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఫిబ్రవరి 2023న పృథ్వీ షా, సప్నా గిల్ మధ్య వివాదం జరిగింది. ముంబైలోని అంధేరి ప్రాంతంలోని ఒక పబ్లో పృథ్వీ షా, సప్నా గిల్ గొడవ పడ్డారు. సప్నా గిల్ తన స్నేహితురాలు పృథ్వీ షాతో సెల్ఫీ కోరిందని, క్రికెటర్ దానిని తిరస్కరించడంతో పాటు ఫోన్ లాక్కుని విసిరేశాడని ఆమె ఆరోపించారు. ఆ తర్వాత సప్నా గిల్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా క్రికెటర్ షా, అతని స్నేహితులు తనపై దాడికి యత్నించారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీవ్రమైన ఆరోపణలు చేయడం కలకలం రేపింది.

# టీ20 ప్రపంచకప్..అహ్మదాబాద్‌లో ఫైనల్

**టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!**

**ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు**



భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు.. భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్, ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు క్వాలిఫై అవుతాయి. సూపర్-8 రౌండ్‌లో టాప్-4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.

## ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ సిక్సర్ల వర్షం!

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ నెట్ సెషన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. గంటపాటు సాగిన ప్రాక్టీస్‌లో 25 - 30 సిక్సర్లు బాదినట్లు సమాచారం. యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడాలనే సంకేతాలను టీమిండియా పంపింది. సూర్యకుమార్ యాదవ్ కూడా తమ వ్యూహాన్ని స్పష్టం చేశాడు. ఈరోజు రాత్రి భారత్, యూఏఈ తలపడనున్నాయి. తుది జట్టులో ఆల్‌రౌండర్లకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఆసియా కప్ 2025 ఆరంభ మ్యాచ్‌కు ముందే టీమిండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన దూకుడు ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆప్షనల్ నెట్ సెషన్‌లో అభిషేక్ ఒక్క గంటపాటు సాగిన బ్యాటింగ్‌లో 25 నుంచి 30 సిక్సర్లు బాదాడు. బౌండరీ బయటకు టార్గెట్‌గా పెట్టుకుని నెట్ ప్రాక్టీస్‌ను పూర్తిగా రేంజ్ హిట్టింగ్ ఎగ్జిబిషన్‌లా మార్చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో సీనియర్లలో కొందరు విశ్రాంతి తీసుకున్నా, యాభై సిక్సర్లతో స్పాట్‌లైట్ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు అభిషేక్. యూఏఈపై తొలి మ్యాచ్‌కు ముందు టీమిండియా లక్ష్యమేంటో అభిషేక్ నెట్ సెషన్‌తో చెప్పేసింది. స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తన దూకుడు యత్నాలపై స్పష్టతనిచ్చాడు. అందుకోసమే అభిషేక్ శర్మ ప్రాక్టీస్ సెషన్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. "అగ్రెషన్ లేకుండా ఈ ఆట ఆడటం అసంభవం. మేము మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు ఎప్పుడూ అగ్రెషన్‌తోనే ఉంటాం. నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ రోజు రాత్రి దుబాయ్ వేదికగా భారత్ - యూఏఈ మధ్య మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే టీమిండియా తన వ్యూహం చెప్పేసింది. కేవలం హిట్టింగే టార్గెట్‌గా భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది.

## బీసీసీఐకి ఉత్తరాఖండ్ హైకోర్టు నోటీసులు

ఉత్తరాఖండ్ హైకోర్టు బీసీసీఐకి మంగళవారం నోటీసులిచ్చింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.12 కోట్లను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ దుర్వినియోగం చేసిందనే ఆరోపణలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన హైకోర్టు బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్? ఆధారంగా ఆటగాళ్లకు అరటిపండ్ల కోసం రూ.35 లక్షలకు ఖర్చు చేశారని పిటిషనర్ ఆరోపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆకౌంట్స్?పై దర్యాప్తు కోరుతూ డెహ్రాడూన్?కు చెందిన సంజయ్ రావత్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్?ను హైలైట్ చేస్తూ, అందులో ఖర్చులు చూసి షాక్?కు గురైనట్లు పేర్కొన్నారు. కేవలం ప్లేయర్లకు అరటిపండ్లు అందించేందుకే రూ.35 లక్షలు ఖర్చైనట్లు ఆడిట్ రిపోర్ట్?లో ఉన్నట్లు తెలిపారు. అందుకే ఆ రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆడిట్ రిపోర్ట్?పై దర్యాప్తు చేపట్టాలని పిటిషన్?లో పేర్కొన్నారు. క్రికెట్ డెవలప్?మెంట్ కోసం కేటాయించిన ఆ నిధులను, కొందరు వ్యక్తిగత బెనిఫిట్ కోసం దుర్వినియోగం చేశారని అన్నారు. ఆహార ఖర్చుల ముసుగులో అసోసియేషన్ కోట్లు స్వాహా చేసిందని, రాష్ట్ర ఆటగాళ్లకు తగిన సౌకర్యాలు ఎప్పుడూ కల్పించలేదని పిటిషనర్లు ఆరోపించారు. కాగా, సింగిల్ బెంచ్ జస్టిస్ మనోజ్ తివారి ఈ పిటిషన్లపై వాదనలు విన్నారు. ఇక ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. రాష్ట్ర క్రికెట్ బోర్డు నిర్వహించే టోర్నమెంట్?లకు కూడా బోర్డు భారీగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా, రూ.6.4 కోట్లు ఈవెంట్ మేనేజ్?మెంట్ ఫీజులు, రూ.26.3 కోట్లు టోర్నమెంట్ల నిర్వహణ, ట్రైయల్ మ్యాచ్?లు ఇతరత్రా అవసరాలకు ఖర్చు అయ్యింది. అయితే గతేడాది ఈ ఖర్చు రూ. 22.30 కోట్లే ఉంది. కాగా, ఇదే నెల 5న బోర్డుకు సంబంధించి మరో పిటిషన్? హైకోర్టుకు ముందుకు వచ్చింది. 2025 సీజన్?కు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రీమియర్ లీగ్?లో టెండర్ల వ్యవహారంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ సరైన విధానంలో జరగడం లేదని, కావాలని ఒకే కంపెనీకి టెండర్లు దక్కేలా చేస్తున్నారని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై స్పందించిన హైకోర్టు దీనిపై తమ సమాధానం తెలపాలని జస్టిస్ నరేందర్, జస్టిస్ సుభాష్ బెంచ్ బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? బోర్డు అధికారులకు నోటీసులు పంపించింది. అలాగే 2019లోనే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్?కు బీసీసీఐ గుర్తింపు లభించిందని, అప్పట్నుంచి రాష్ట్ర బోర్డుకు జాతీయ క్రికెట్ అసోసియేషన్? నుంచి రూ.22 కోట్లకు పైగా నిధులు వచ్చాయని ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి పిటిషన్?లో పేర్కొన్నారు. అయితే ఆ నిధులను కొందరు అధికారులు తమ స్వార్థం కోసం పక్కదారి పట్టించారని ఆరోపించారు. అంతేకాకుండా అధికారులు అసోసియేషన్?లో ఎలాంటి అభివృద్ధి చేయరని, ప్లేయర్లకు సరైన సౌకర్యాలు కల్పించరని అన్నారు. అందుకు బదులుగా ప్లేయర్లకు కేవలం నీళ్లు, అరటిపండ్లనే ఇస్తారని తెలిపారు.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి




నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

**చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు**



లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగి ంచాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.




## కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శి

# చిత్ర విజయంతో సూపర్ ఫీమేల్ హీరోగా ప్రశంసలు

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియ దర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు- వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీ కరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్ట ర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగోమలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.




# మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్ ఓ పెద్ద అనుభూతి




చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తేజ సమాధానమిచ్చారు.

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్




పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని

# మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్ రద్దు

రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత వన్డే జట్టు వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అలాగే భారత మహిళా జట్టు ఆస్ట్రేలియాలో వన్డేలు, టీ20లు, టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను కూడా ఆడనుంది. కానీ, ఈ పర్యటన ఈ సంవత్సరం కాదు, వచ్చే సంవత్సరం జరుగుతుంది. దీని కోసం క్రికెట్ ఆస్ట్రేలియా ఓ కీలక అడుగు వేసింది. దీని కారణంగా వచ్చే ఏడాది మెల్‌బోర్న్‌లోని జంక్షన్ ఓవల్‌లో జరగాల్సిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోని రెండవ మ్యాచ్‌ను ఇప్పుడు హెూబర్ట్‌కు మార్చారు. దీని వెనుక ఉన్న కారణం కూడా వెలుగులోకి వచ్చింది.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రెండవ మ్యాచ్ మెల్‌బోర్న్‌లోని జంక్షన్ ఓవల్ మైదానంలో జరగాల్సి ఉంది. కానీ, అప్పటికి ఈ మైదానంలో కొత్త ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయరు. దీని కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌ను హెూబర్ట్‌కు మార్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ ఆపరేషన్స్ హెడ్ పీటర్ రోచ్ మాట్లాడుతూ, ఈ మ్యాచ్‌ను జంక్షన్ ఓవల్ నుంచి తరలించాల్సి రావడం, ఈ సీజన్‌లో మెల్‌బోర్న్‌లో మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగకపోవడం మాకు నిరాశ కలిగించింది. ఈ మ్యాచ్‌కు చాలా వారాల ముందే జంక్షన్ ఓవల్‌లోని లైట్లు ఏర్పాటు చేస్తారని మేమందరం ఊహించాం. మైదానంలో లైట్ల వెలుగులో మొదటి అంతర్జాతీయ మ్యాచ్‌ను నిర్వహించాలని ఎదురు చూస్తున్నాం. కానీ అది ఇకపై సాధ్యం కాదు' అని తెలిపాడు. 2026లో భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటన గురించి మాట్లాడుకుంటే, ఇది మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడుతుంది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల సిరీస్, తరువాత ఒకే టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ పర్యటనలో మొదటి టీ20 మ్యాచ్ ఫిబ్రవరి 15న జరుగుతుంది. చివరి టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. కానీ, దీనికి ముందు, భారత మహిళా జట్టు స్వదేశంలో జరిగే 2025 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకోవాలని కోరుకుంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609